వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 124 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-

## తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాదికి ,

# జన్మదిన శుభాకాంక్షలు










పట్టుదలతో నా కార్యసిద్ధికి నా ప్రేమకు నా ప్రయత్నంలో దేనికి భయపడకుండా నిర్భయంగా ఒక కార్యాన్ని చేపట్టి ఈ నా ప్రయత్నంలో కానీ దానిని సాధించేవరకు నా ప్రయత్నం వదలను మనిషి జీవితాంతం గుర్తుండిపోయే విధంగా మా నాన్నగారు మా అమ్మగారు నాకు నేర్పిన నాకు చూపించిన దారిలో మంచి లక్షణాలు బాహ్య ప్రపంచానికి అందజేయాల్సిన సేవలు నా మంచి కార్యానికి ఈ ప్రపంచానికి అందించాలని నా చిన్ని ఆశ ఏ పరిస్థితులు అనేవి ఎన్నో ఆటంకాలు వచ్చినా కానీ నా ఆశయం మాత్రం మీ సేవ కోసం కాబట్టి నేను విజయం సాధించాలని నిరాశ పడకుండా అన్ని విజయాలను సాధించాలని మీ ఆశీర్వాదాలతో మీ ధైర్యంతో మా నాన్న అమ్మగారి ప్రోత్సాహంతో మీ భవిష్యత్తులను తీర్చిదిద్దేందుకు నేను ధైర్యంతో మీకోసం నా బాధ్యతలతో ఉండి మీకు సేవకుడిలా మారి అనంతమైన సహనాన్ని పొంది మీయొక్క విజయాల కోసం మీ వెంట ఉంటాను నా ప్రయత్నంలో ఓడిపోతానని భయంతో ప్రయత్నించకపోవడం కంటే ప్రయత్నించి గెలవడం నా లక్ష్యం మీకోసం దేనిని అయిన సాధించేందుకు మీకు నా జీవితాంతం నా సేవలు మీకోసం నా జీవితం అంకితం చేస్తానని నా పుట్టినరోజు సందర్భంగా మా అమ్మ నాన్నగారు నేర్పిన గుణగణాలతో మీ సేవ కోసం నా జీవితమే అంకితం అని నా మాట ఇస్తున్నాను నాకోసం వచ్చిన బంధువులు స్నేహితులు ఆప్తులు కాలనీవాసులు మా తోటి మిత్రులు అతిథులు అందరూ విచ్చేసి ఆశీర్వదించారు నా యొక్క పూజలు గురువుగారు నా శ్రేయోభిలాషి నా స్నేహితుడు నా వేలు పట్టుకొని పట్టుకుని నడిపించినటువంటి నా యొక్క దేవుడు మా నాన్నగారు రిటైర్డ్ జడ్జి తరి గోప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధి గారు నా యొక్క మాతృమూర్తి మా అమ్మగారు లక్ష్మి నా తప్పటడుగులను సరిదిద్ది నన్ను నడిపించినటువంటి మా అమ్మ గారు వీరి యొక్క ఆశీర్వాదాలతో మా తోటి వారి ఆశీస్సులతో శుభాకాంక్షల తో నేను తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతిని టీ పిసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గా బాధ్యత చేపట్టిన నాకు పుట్టినరోజు సందర్భంగా అభినందనలు తెలిపారు మరియు బంధుమిత్రులు తోటి సహా ఎంతో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరిగినవి ఇందులో భాగంగా దైవంగా భావించే శ్రీరాముడు సీతమ్మకు లక్ష్మణునికి ఉడుతా భక్తిగా మీ శ్రేయోభిలాషి రవిరాజు బ్రదర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు





ప్రత్యేకమైన ఈ రోజు మాకు అంతులేని ఆనందాన్ని చేకూర్చిన రోజు అద్భుతమైన జ్ఞాపకాలను మా కుటుంబ సభ్యుల మధ్య మా స్నేహితుల మధ్య మా బంధువుల మధ్య జరుపుకుంటున్న జన్మదిన వేడుకలు ప్రేమలు ఆనందాలు మరెన్నో అద్భుతమైన సంవత్సరాలు గడపాలని విజయాలతో అంతులేని ఆనందాన్ని చేకూర్చాలని పూర్ణాఆయుష్తో జీవితం గడపాలని అందరూ వచ్చి నాకు ఆశీర్వాదాలు దీవెనలు ఇచ్చారు ఇందుకుగాను నేను నా విధులను ఎంతో బాధ్యతగా చేపట్టి నేను వందలో ఒకరిగా ఉండటానికి ప్రయత్నిస్తూ మంచి స్టూడెంట్స్ ను విద్యావంతులుగా వృద్ధులను అనాథలను ఆరోగ్యవంతులుగా మీకోసం చేసే ప్రతి పనిని నా ఆశయాన్ని నా బాధ్యతగా స్వీకరించి నా బాధ్యత బలహీన పడకుండా నా ప్రతి ఆలోచనలో పసిబిడ్డ ను తల్లి ప్రేమతో అనురాగాలతో ఆదరించినట్టు నేను ఆదర్శంగా తీసుకొని చేసే నా ప్రయత్నంలో వేయిసార్లు విఫలమైన నేను మళ్ళీ మళ్ళీ ప్రయత్నించి ఇతరులకు సహాయాన్ని అందించడానికి ఎల్లప్పుడు నేను రెడీగా ఉండి మీకు ఎటువంటి సహాయాన్ని గాని నా సలహాల్ని గాని మీరు పొంది నా ద్వారా ఆత్మస్థైర్యంతో నా సేవలు పొందండి మీరు నా తెలివితేటలను నాకోసం కాకుండా నా బ్రతుకు మీ బాగు కోసం వాడాలి అనే నా ప్రయత్నం చిత్తశుద్ధితో ఓర్పుతో

**విష్ణు, శివ, మోహిన్ మరియు అంజనేయులు ఎల్లయ్య , సంతోష్ రావు , తరిగొప్పుల లక్ష్మి, సుమలత -శ్యాం ప్రసాద్, పాస్టర్ రామకృష్ణ ,తరిగొప్పుల మహేందర్ రిటైర్డ్ జడ్జి, మరియు సంతోష్, రాకేష్, ఎస్ కే భాష, మరియమ్మ , స్వర్ణలత , నాగేందర్ బాబు, చిట్టి,మరియు రవి రాజు ,కొత్త లక్ష్మి .వంశీ,సన్నీ న్యూస్ పేపర్ ఎడిటర్, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు**

## మార్క్ పాస్టర్ ఆధ్వర్యంలో తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాది జన్మదిన వేడుకలు జరిగింది

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 124 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-





## హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణస్వీకారం

- అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం
- హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, చంద్రబాబు

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్)చండీగఢ్,
హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో

-మిగతా 3 లో

# బీఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ




- తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే
- ఇది కేటీఆర్, కేసీఆర్‌దో కాదు...తెలంగాణ ప్రజలది
- కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది
- బీజపీ మత రాజకీయాలు చేస్తోంది
- బీఆర్ఎస్వి సమావేశంలో కేటీఆర్ విమర్శలు

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,
రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం..

-మిగతా 3 లో



## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

### అధికారులను ఆదేశించిన సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,
ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్

-మిగతా 3 లో



## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

- కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్
- 51వ భారత్ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యే ఛాన్స్
- కేంద్ర ప్రభుత్వం పరిశీలన తర్వాత బాధ్యతలు

న్యూఢిల్లీ,
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన

-మిగతా 3 లో



## జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

- మళ్లీ ప్రిలిమ్స్ నుంచి పరీక్షల పక్రియ
- పాత జీవో ప్రకారమే ఎగ్జామ్ జరపాలని అభ్యర్థన
- పీసీసీ చీఫ్, కేటీఆర్‌లతో విడివిడిగా అభ్యర్థుల భేటీ

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,
తెలంగాణలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల వివాదం ముదురుతోంది. మెయిన్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళనతో నగరంలో వాతావరణం హీటెక్కింది. అటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కీలక నేతలతో అభ్యర్థులతో భేటీ కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. గ్రూప- 1 అభ్యర్థులు అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ నేతలను కలవడం చర్చనీయాంశంగా మారింది. గాంధీ భవన్ లో గ్రూప్-1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల డిమాండ్లను తెలుసుకున్నారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు

-మిగతా3లో



### మూసీ సుందరీకరణ కాదు..

# మూసీ నది పునరుజ్జీవం

- మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం
- మూడు నెలలు కేటీఆర్, హరీష్, ఈటెల అక్కడ ఉంటారా
- వారికి సకల సౌకర్యాలు కలిగంచి ఉంచుతాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సీఎం రేవంత్

హైదరాబాద్,
తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై

-మిగతా 3 లో

## మద్యం ధరలపై కన్నేసిన సర్కార్

### ధరలు పెంచే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్,
తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. మద్యంతో ఎంజాయ్

-మిగతా 3 లో

## చీరలు లేకుండానే ముగిసిన బతుకమ్మ



- బతుకమ్మ చీరలపై పొంతనలేని మాటలు
- సీతక్క మాటలు అర్థం లేనివంటూ హరీష్ విమర్శలు

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చీరలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఆ బతుకమ్మ చీరలతో ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేవారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరలు మాయమయ్యాయి. బతుకమ్మ చీరలపై ప్రజలు ప్రశ్నిస్తే.. మంత్రులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. కేసీఆర్ ఏటా ఇచ్చే బతుకమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఎందుకు బంద్ చేసిందన్న దానికి సమాధానం చెప్పకుండా మంత్రి సీతక్క పొంతన లేని వ్యాఖ్యలు చేయడం

-మిగతా 3 లో

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

**-రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయి**



**హైదరాబాద్,**
తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా, తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని.. ఆ తర్వాత వాయువ దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలతో పాటు వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలుపడుతాయని ఐఎండీ అంచనా వేసింది.

## విమానాలకు వరుస బాంబు బెదిరింపులు

**-ఎయిరిండియా విమానానికి మళ్లీ బెదిరింపు**

**-పరిస్థితిని సమీక్షించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**ముంబై,**
వరస బాంబు బెదిరింపుల ఘటనలు భారత విమానయాన రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. వరసగా నాలుగో రోజు కూడా బాంబు బెదిరింపు వచ్చాయి. ముంబై నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ల్యాండింగ్‌కి కొన్ని గంటల ముందు ఎమర్జెన్సీ సిగ్నల్స్‌ని పంపించినట్లు ఫ్లైట్ ట్రాకర్ ఫ్లైట్ రాడార్ 24 గురువారం తెలిపింది. విమానం 'స్క్వాకింగ్ 7700' కోడ్‌ని పంపించింది. ఇది సాధారణ అత్యవసర పరిస్థితిని తెలియజేస్తుంది. ముంబై నుంచి ఎయిర్ ఇండియా విబమానం గురువారం ఉదయం 7.05 గంటలకు టేకాఫ్ అయింది. తూర్పు ఇంగ్లండ్ మీద ప్రయాణించే సమయంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. విమానం షెడ్యూల్ ప్రకారం లండన్ హీత్రూ విమానాశ్రయంలో మధ్యాహ్నం 12.05 గంటలకు దిగాల్సి ఉంది. 'స్క్వాకింగ్ 7700' విమాన పరిస్థితిని సమీపంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కి తెలియజేస్తుంది. నాలుగు రోజుల్లో కనీసం 20 విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ రోజు 5 ఎయిర్ ఇండియా, రెండు విస్తారా, రెండు ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బాంబు బెదిరింపుల అంశంపై నిన్న పార్లమెంటరరీ స్టాండింగ్ కమిటీ సమావేశమైంది.

## రూ. 1200 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు

**మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు**

**ముంబయి,**
మహారాష్ట్రలోని ఓ మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. రూ. 1200 కోట్ల కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు వ్యవహారంలో ఆమె ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడడమే అందుకు కారణంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని సీబీఐ తాజాగా వెల్లడించింది. జల్‌గావ్ జిల్లాలోని భైచంద్ హీరాచంద్ రైసోనీ క్రెడిట్ సొసైటీ ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో అనేకమందిని మోసం చేసింది. రూ. 1200 కోట్లకు పైగా కుంభకోణానికి పాల్పడింది. ఈ కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు 2020లో సీబీఐకి బదిలీ అయింది. ఈ వ్యవహారానికి సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన సిట్‌కు ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టకే నేతృత్వం వహించారు. ఈ క్రమంలోనే ఆమె దర్యాప్తులో ఎన్నో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. ఒకే రోజు ఒక్క నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం.. కేసు కోసం హాజరుకాకుండానే ఫిర్యాదుదారుల సంతకాలను ఫోర్జరీ చేయడంలో అధికారిణి ప్రమేయం ఉన్నట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడినట్లుగా దర్యాప్తు సంస్థ ఫిర్యాదులో ప్రస్తావించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీబీఐ కేసు నమోదు చేసింది. 2020లో ఈ వ్యవహారానికి సంబంధించి కంపెనీ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదు చేసింది. మరుసటి ఏడాది ప్రధాన నిందితుడు జితేంద్ర కందారేను పుణె పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై విచారణ కొనసాగుతోంది.

# పౌరసత్వ చట్టంలో సెక్షన్ 6ఎ రాజ్యాంగబద్ధమే

**-4:1 మెజారిటీతో సుప్రీంకోర్టు తీర్పు**

**న్యూఢిల్లీ:** పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీతో తీర్పు వెలువరించింది. జస్టిస్ జె.బి.పార్దీవాలా మాత్రం ఈ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధమైనదని అభిప్రాయపడ్డారు. అస్సాంలో అక్రమ వలసదారులకు భారత పౌరతస్వం మంజూరు చేయడానికి సంబంధించినది ఈ సెక్షన్. అక్రమ వలసల సమస్యకు అస్సాం ఒప్పందం రాజకీయ పరిష్కారాన్ని అందించిందని చంద్రచూడ్ పేర్కొన్నారు. 1955లో తీసుకువచ్చిన పౌరసత్వ చట్టంలో సెక్షన్ 6ఎను ప్రత్యేక నిబంధనగా పొందుపరిచారు. 1985 ఆగస్టు 15న అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం, అస్సాం ఉద్యమ నేతలతో చర్చలు జరిపి ఒప్పందాన్ని కుదుర్చుకుని సంతకాలు చేసింది. అక్రమ శరణార్థులను గుర్తించి, వారిని తరలించాలనే



డిమాండ్‌తో ఆరేళ్ళపాటు అఖిల అస్సాం విద్యార్థుల యూనియన్ (అసు) ఆందోళనలు, ఉద్యమాలు జరిపింది. వలసలకు సంబధించి తలెత్తే ఆర్థిక ప్రభావాలతో వలసలకు సంబంధించిన మానవతా సాయాన్ని ఈ సెక్షన్ సమతూకం చేస్తుందని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. మానవతా కోణానికి సంబంధించిన ఆందోళనలను ఈ సెక్షన్ పరిష్కరిస్తోందన్నారు. పైగా కటాఫ్ తేదీ 1971 మార్చి 25 కూడా సహేతుకమైనదేనన్నారు. సెక్షన్ 6ఎ అనేది తక్కువగా ప్రజలను కలుపుకోలేదు, అలా అని ఎక్కువగా కూడా కలుపుకోవడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ జాతుల గ్రూపులు వుండడం వల్ల సాంస్కృతిక హక్కులు ఉల్లంఘించబడడం లేదన్నారు. విదేశీయులను గుర్తించడమనేది చాలా విస్తారమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. "ఒక వ్యక్తి విదేశీయుడు అని అనుమానం వస్తే, ఆ వ్యక్తి 1966–1971 మధ్య వచ్చి వుంటే తాను దేశ పౌరుడినే అని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఆ వ్యక్తి మీదే వుంటుందని జస్టిస్ పార్దీవాలా పేర్కొన్నారు.

# షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్

**-నవంబర్ 18లోగా హాజరు పర్చాలని కోర్టు ఆదేశం**

ఢాకా,
బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై అరెస్టు వారెంట్ జారీ అయింది. ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది. నవంబరు 18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం తన ఆదేశాల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. తర్వాత నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి 60 ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రిబ్యునల్ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్‌కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయిన



సంగతి తెలిసిందే. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్‌కు చేరుకున్న తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. ఇదిలా ఉంటే.. హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని యత్నాలు చేస్తుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ గతంలో పేర్కొంది. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రిబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణహోమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రిబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తాజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడించారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరుపరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా సాగిన విషయం తెలిసిందే. ఉద్యమాన్ని అణిచివేసేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విద్యార్థి నేతలు ఆరోపించారు. హింసాత్మక ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు మరింత ఉధృతం కావడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. ఆమె ప్రస్తుతం భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. హసీనా రాజీనామా తర్వాత నోబెల్ గ్రహీత, ఆర్థిక వేత్త మొహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంలో హింసకు పాల్పడిన వారిపై కేసులు నమోదు
చేసి విచారణ జరుపుతున

# మిలిటరీ దంపతుల ఆత్మహత్య

**- భర్త ఆగ్రాలో.. భార్య ఢిల్లీలో**

**న్యూఢిల్లీ :** భారత సాయుధ దళాల్లో పనిచేస్తున్న ఓ జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఐఎఎఫ్, ఆర్మీలో కెప్టెన్‌గా విధులు నిర్వహిస్తున్న వారిద్దరూ.. వేర్వేరు నగరాల్లో ఒకేరోజు ప్రాణాలు కోల్పోవడం గమనార్హం. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. దీన్ దయాళ్ దీప్ (32) ఆగ్రాలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఐఎఫ్ ఫ్లైట్ లెఫ్టినెంట్‌గా పనిచేస్తున్నారు. అదే నగరంలోని సైనిక ఆస్పత్రిలో అతడి భార్య రేణు తన్వర్ ఆర్మీలో కెప్టెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే.. ఇటీవల తన్వర్ తన తల్లి, సోదరుడితో కలిసి వైద్య చికిత్స కోసం ఢిల్లీకి వెళ్లారు. ఇంతలో ఏమైందో తెలియదు.. ఒకేరోజు ఈ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాత్రి భోజనం తర్వాత గదిలోకి వెళ్లిన దీప్ మరుసటి రోజు బయటకు రాకపోవడంతో సహోద్యోగులు తలుపు పగలగొట్టి చూడగా, ఉరికి వేలాడుతూ కనిపించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.భోజన సమయంలో దీప్ తమతో సరదాగానే మాట్లాడారని.. అప్పుడు అతడి ముఖంలో ఎలాంటి ఆందోళన కనిపించలేదని సహోద్యోగుల్లో ఒకరు వెల్లడించారు. ఉదయం ఎంతసేపటికీ బయటికి రాకపోవడంతో అనుమానంతో తలుపులు పగలగొట్టి



చూసేసరికి దీప్ విగతజీవిగా కనిపించారని పోలీసులకు తెలిపారు. మరోవైపు.. అదేరోజు తన్వర్ కూడా ఢిల్లీ కంటోన్మెంట్‌లోని అధికారుల మెస్ హాల్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారు.

**ఆయనతో పాటే నాకూ దహన సంస్కారాలు చేయండి**

అక్కడున్న సిబ్బంది సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ఆమె మృతదేహం పక్కన సూసైడ్ నోటును స్వాధీనం చేసుకున్నారు. తన భర్త మృతదేహంతో కలిపి తనకూ దహన సంస్కారాలు నిర్వహించాలని ఆమె కోరారు. తన్వర్ ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో ఆమె తల్లి, సోదరుడు ఆస్పత్రిలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. దీప్ వద్ద ఎలాంటి సూసైడ్ నోటు లభ్యం కాలేదు. దీంతో అతడి మృతిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

(మొదటి తరువాయి)

తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

# మూసీ సుందరీకరణ కాదు..

## మూసీ నది పునరుజ్జీవం

(మొదటి తరువాయి)

ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీా ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రూప్- 1 పరీక్షలు

(మొదటి తరువాయి)

సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

# హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణస్వీకారం

(మొదటి తరువాయి)

ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ , ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరిగింది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. 90 స్థానాల్లో 67.9 శాతం పోలింగ్ నమోదైంది. గెలుపొందిన సీనియర్ నేతల్లో నయాబ్ సింగ్ సైనీతో పాటు, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, ఃఏఖ నేత అనిల్ విజ్ (అంబలా కాంట్), శ్రుతి చౌదరి (తోషమ్), ఎఔఒఆ అర్జున్ చౌతాలా తదితరులు ఉన్నారు.

# మద్యం ధరలపై కన్నేసిన సర్కార్

(మొదటి తరువాయి)

చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకుగానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం.

# జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

(మొదటి తరువాయి)

కోరారు. పాత జీవో 55 ప్రకారం పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్టలలో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దన్నారు. పెంచిన 60 పోస్ట్ ల్లో మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా 503 పోస్ట్ ల్లో60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది). జీవో 29 , రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించి పరీక్షలు పెట్టాలనిమహేష్ ను కోరారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలని అన్నారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. సాయంత్రం వరకు దీనిపై తగిన సమాచారం ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు కేటీఆర్ పై పీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా..? అంటూ కేటీఆర్ కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ ను విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నే.. డీఎస్సీ.. వైద్యారోగ్యశాఖ లో ఉద్యోగాలు. గ్రూప్స్.. పోలీసు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మీరు ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ -1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు. అయితే గ్రూప్-1 మెయిన్స్‌ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కానీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇదిలా ఉంటే ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే.

# బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

(మొదటి తరువాయి)

ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెంట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# చీరలు లేకుండానే ముగిసిన బతుకమ్మ

(మొదటి తరువాయి)

శోచనీయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మా ప్రభుత్వం ఏటా రూ. 300 కోట్లతో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిందని ఒప్పుకున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు అని సీతక్కను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అయితే అంతకు మించిన ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించినట్లు భ్రమలు కలిపించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహిళలకు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు చేయకుండా, ప్రచారం కోరుకోవడం ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు అలవాటుగా మారింది. మహాలక్ష్మి పథకానికి ఈ రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న 93 లక్షల కుటుంబాలలో 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళను అర్హులుగా తీసుకున్నా.. 10 నెలలుగా నెలకు రూ. 2,500 చొప్పున 93 లక్షల మహిళలకు ఒక్కొక్కరికీ రూ. 25,000 వేలు బాకీ పడ్డారు. అంటే మొత్తం రూ. 23,250 కోట్లు. మహాలక్ష్మి అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రూ. 3,325 కోట్ల లెక్క చెప్పి, చెల్లించాల్సిన రూ. 23,250 కోట్లు కప్పి పుచ్చారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## సంపాదకీయం

# పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలి !

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేరుస్తామని అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు తగ్గట్లుగా అడుగులు వేయాలి. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న ఆకాంక్షలు త్వరగా నెరవేర్చాలి. ఇదే సందర్భంలో ఇక ఉచిత పథకాలను దరిచేరకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు,రూపాయికి కిలోబియ్యం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు చెక్ పెట్టాలి. పంటలను పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధరలకు కొనడమే రైతులను ఆదుకోవడం అవుతుంది. వారికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం, పంటరుణాలను అందించడం,నీట వసతి కల్పించడం ప్రధాన ఎజెండా కావాలి. ఇవన్నీ కల్పించి పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల్లో ఆదుకునేలా ఉండాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇలా చేస్తే వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇవి చేయకుండా నేలవిడిచి సాము చేయడం సరికాదు. అలాగే విద్యావైద్య రంగాలను కూడా గ్రామస్థాయి లో పటిష్టం చేయాలి. సాగు,తాగునీటి వనరులతో పాటు, పంటలు పండే భూములకు ఇక్కడ కొదువలేదు. పనిచేయడానికి జనం ఉన్నారు. వీటి ఎలా ఉపయోగించాలన్నది నేతల సమర్థత మీద ఆధారపడి ఉంది. పథకాలు, పందేరాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లడం అసాధ్యం అని గుర్తించాలి. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వంలా అభూతకల్పనలు,భ్రమలు కల్పించడం మానుకోవాలి.అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయి. పంచాయితీలను పటిష్టం చేసి వాటి ద్వారానే గ్రామాల పురోభివృద్ధికి పాటుపడాలి. రాజ్యాంగం ఇచ్చి అధికారాలను పంచాయితీలకు దఖలు పర్చాలి. తెలంగాణ ప్రజల బతుకులు మారాలన్న ఏకైక లక్ష్యంతో పోరాటం చేసి సాకారం చేసుకున్న ప్రత్యేక తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి అయ్యాయి. నిజానికి ఇలాంటి చిన్న రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నా ప్రజల ఆకాంక్షలు తీరలేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పదేళ్లు కల్వంకుంట్ల కుటుంబం రాజభోగాలు అనుభవించింది. గడీల పాలన అందించింది. దీనిని నిందిస్తూ కాలయాపన చేయకుండా రేవంత్ సర్కార్ ముందుకు సాగాలి. అలాగే ఈ పదేళ్లలో తెలంగాణలో ఎవరి బతుకులు మారాయన్నది గమనిస్తే.. రాజకీయ పార్టీల్లో కొందరి బతుకులు మారాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతో ప్రజల బతుకులు అలాగే ఉన్నాయి. ఈ క్రమంలో పదేళ్ల పాలనపైనా, ప్రజల జీవన చిత్రంపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రేవంత్ ప్రభుత్వం గత విధ్వంసాలను గుర్తించి ముందుకు సాగాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చర్చించాలి. మూసపద్ధతిలో కాకుండా నిర్మాణాత్మక వైఖరితో ముందుకు సాగితే సింగపూర్, మలేషియా లాంటి చిన్నచిన్న దేశాలను అధిమించవచ్చు. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న నినాదంలో ఏవీ సాకారం కాలేదు. గత ప్రభుత్వ తప్పిదాలను సమిక్షిం చుకుని ప్రజలు కోరుకుంటున్న విధంగా పాలన సాగించాలే కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలి. లేకుంటే..రాజకీయాల్లో ప్రజలు తమదైన రీతిలో బుద్ధి చెబుతారని గుర్తించాలి. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు లోనూ.. పథకాలను అమలు చేయడంలోనూ.. అంతకు మించిన స్వార్థ ప్రణాళికతో కెసిఆర్ తొమ్మిదిన్నరేళ్లు పాలించారు. అందుకే ఆయన రాజకీయ జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అప్రతిహతంగా కొనసాగింది. కానీ ప్రజలనే వారు ఎల్లవేళలా దేగకళ్లు పెట్టుకుని చూస్తుంటారని గమనించలేదు. ఇవాళ తెలంగాణ అమరవీరుల కోసం కన్నీరు కారుస్తానంటే ప్రజలు నమ్మరు. తవ్వినకొద్దీ అవినీతి పుట్టలు బయటపడుతున్నాయి. ఒక్కో పథకం తవ్వేకొద్దీ అవినీతే తప్ప ప్రజలకు మేలు చేసిన ఆనవాళ్లు కానరావడం లేదు. కాళేశ్వరంతో పాటు అనేక ప్రాజెక్టులను కట్టినట్లు చెప్పి అవినీతిని పారించారు. చెరువులను పునరుద్దరించి గొలుసుకట్టు చెరువులకు ప్రాణం పోసామని డొల్ల మాటలు ప్రచారం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేసామని బుకాయించారు. హరితహారంతో పచ్చదనాన్ని పెంచామని చెప్పి పచ్చి అబద్దాలు చెప్పారు. అన్ని పథకాల్లో అవినీతి దాగివుందన్న సత్యం బయటకు రావడంతో ప్రజలతో పాటు ప్రపంచం కూడా విస్తుపోయింది.ప్రజలకు ఆదర్శ నేతగా నిలవాల్సిన కెసిఆర్ కేవలం తన కుటుంబం, తన బంధువుల కోసం స్వార్థ రాజకీయాలు చేసారని చెప్పడంలో సందేహం లేదు. ఓ రకంగా చెప్పాలంటే పదేళ్ల కెసిఆర్ పాలన అంతా గోబెల్స్ ప్రచారంతో సాగింది. ఇప్పుడు అధికారం కోల్పోవడంతో అదే పనిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారు. నిత్యం ఏదో ఒక ఆరోపణతో తమ గత పాపాలను బయటకు రాకుండా చూస్తున్నారు.తెలంగాణలో కెసిఆర్‌ను మించిన విజనరీ నేత లేదని అప్పుడూ, ఇప్పుడూ భ్రమింప చేస్తున్నారు. కరిమింగిన వెలగ పండులా ఆయన విజనరీ అంతా లోపాలపుట్ట అని తేలింది. అనేక ఆశలు,ఆశయాలతో, అమరుల త్యాగాల తో పురుడుపోసుకున్న తెలంగాణను అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నా, స్వార్థమనే పథకంలో కొట్టుకు పోయాయి. ఈ క్రమంలో పదినెలల రేవంత్ ప్రభుత్వం ఆర్భాటాలకు, అనవసర ఖర్చుల కు, ఉచిత పథకాల జోలికి పోకుండా క్షేత్రస్థాయిలో సమస్యలపై దృష్టి సారించాలి. తెలంగాణ అభివృద్ధిని మళ్లీ పట్టాలకు ఎక్కించాలి. తాము ఇచ్చిన గ్యారెంటీల పేరుతో కాలక్షేపం చేయకుండా గ్రామస్థాయిలో సమస్యలను ఆకళింపు చేసుకోవాలి. గ్రామాలను బలోపేతం చేసి అభివృద్ధి చేయాలి. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చామన్న ఘనత సాధించాలి. ఉద్యోగాల కల్పన, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, వ్యవసాయాన్ని బలోపతేం చేయడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించాలి.

# హర్యానా పాఠం అందకపోతే, 'మహా' ప్రమాదం!

మధ్యలో ఆటంకాలు వస్తాయేమో అని కొందరు పనులు మొదలు పెట్టనే పెట్టరట. వీళ్లు అధములట. మొదలుపెట్టాక, చిన్న విఘ్నం రాగానే తోకముడిచేవాళ్లుంటారు, వాళ్లు మధ్యరకం వాళ్లు. ఇక, ఆరునూరైనా అవరోధాలు ఎన్ని ఎదురైనా ఉత్తములు మాత్రం పనిపూర్తిచేస్తారట. భర్తృహరి నీతులు చాలా చెప్పాడు కానీ, పని మొదలుబెట్టి, చిన్న విజయం రాగానే అదే మహద్భాగ్యం అనుకుని, కాడిపడేసే వాళ్ల గురించి మాత్రం రాయలేదు. అప్పటికింకా కాంగ్రెస్ పార్టీ పుట్టలేదు కాబట్టి, ఆ బాపతు మనుషుల గురించి ఆ కవికి తెలియకపోయి కూడా ఉండవచ్చు. బుధవారం నాడు శ్రీనగర్‌లో ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారానికి హాజరయిన రాహుల్‌గాంధీని, ఆయన సోదరిని, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేని చూసినప్పుడు, వారి మీద అపారమయిన జాలి కలిగింది. మొన్నటి ఎన్నికల్లో వారికి దొరికింది ఒక పావుశేరు గెలుపు మాత్రమే. అంత మాత్రానికే వారి ముఖాలు వెలిగిపోతున్నాయి. హర్యానా జారిపోయింది. జమ్మూకశ్మీర్‌లో గెలుపు ఏదైనా ఉందంటే, అది కూడా నైతికమయిన గెలుపు, నేషనల్ కాన్ఫరెన్స్‌ది మాత్రమే. జమ్మూ ప్రాంతంలో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయింది. కేంద్రపాలిత ప్రాంతం మొత్తం మీద బీజేపీ బాగా పుంజుకున్నది. ప్రభుత్వంలో చేరకుండా కాంగ్రెస్ కొంత పరువు దక్కించుకున్నది కానీ, ఆ ప్రభుత్వం మాత్రం ఏ పాటిది? గవర్నర్ కనుసన్నలలో వ్యవహరించవలసివచ్చే జీహుజూర్ సామంతం!మరి, ఈ కాంగ్రెస్ అల్పసంతోషులు రేపు మహారాష్ట్రలో గట్టి పోటీ ఇస్తారా? జార?ండ్‌లో తమ కూటమిని గెలిపించుకుంటారా? వచ్చే ఏటికి బిహార్‌లో బలపడతారా? లేక, భారం అంతా తమతో పాటు నడిచే మిత్రపక్షాల మీదికి తోసి, నిమ్మకు నీరెత్తుతారా? తమకు కాస్త బలం పెరిగేసరికి, ఏ పొత్తూ వద్దని ఫోజు కొట్టి, హర్యానాలో గర్వభంగం జరిగిన కాంగ్రెస్, మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీతో సవ్యంగా కలసి నడుస్తుందా? పోయిన ఏడాది కర్ణాటకలో బీజేపీ మీద ముఖాముఖి ఘనవిజయం సాధించేసరికి కాంగ్రెస్ గాల్లో తేలిపోసాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు, కాంగ్రెస్‌కు సానుకూలత కూడా పెరుగుతోందని తెలిసినా, పరిస్థితిని పూర్తి అనువుగా మలచుకోవడంలో అగ్రనాయకత్వం సమర్థత అంతంత మాత్రంగానే ఉండడంతో, బొటాబొటి మెజారిటీతో తెలంగాణలో అధికారం దక్కించుకుంది. వరుస బీజేపీ పాలనల తరువాత, ప్రత్యామ్నాయానికి సిద్ధంగా కనిపించినప్పటికీ, మధ్యప్రదేశ్ ఓటర్లను కాంగ్రెస్ ఆకట్టులేకపోయింది. ఇక రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లను వ్యతిరేక ఓటుతో పోగొట్టుకున్నది. పాదువ జోడో యాత్ర తరువాత, అడ్డంగా చేసిన న్యాయ యాత్ర ఫలితమో, ఓటర్ల ఉద్వేగాలను అధిగమించి వాస్తవ



జీవనసమస్యల మీద దృష్టి సారించారో లేదో కానీ, సాధారణ ఎన్నికల్లో, కాంగ్రెస్ తన బలాన్ని రెండింతలకు మించి పెంచుకుంది. బీజేపీకి సొంతంగా మెజారిటీ రాకుండా, 240 దగ్గర నిలిపింది కానీ, ఎన్‌డీఏను, మోదీ మూడో రాకడను నిలవరించలేకపోయింది. యూపీ, మహారాష్ట్ర, హర్యానాల్లో బీజేపీని నేరుగా దెబ్బతీయగలిగినందుకు బహుశా, కాంగ్రెస్ అధిష్ఠానం బాగా అలసిపోయి ఉంటుంది. ఇక చేయాల్సింది, 2029 దాకా వేచిచూడడం మాత్రమే. ఆ లోగా వచ్చే అసెంబ్లీ ఎన్నికలన్నీ వరుసగా తన బుట్టలో పడవలసినవే అనే పగటికలల్లోకి విశ్రమించి ఉంటుంది. తన విజయం ఖాయమనుకుని ఆయుధాలు జారవిడవడం హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి ఒకానొక ముఖ్య కారణం. ఏకైక కారణం కాకపోవచ్చు. హర్యానాలో కాంగ్రెస్ గెలుస్తుందని లోక్‌సభ ఎన్నికల సరళి చెప్పింది. రైతు ఉద్యమాల హోరు చెప్పింది. క్షేత్రస్థాయిపరిశీలనలు చేసిన మీడియా వ్యాఖ్యాతలు చెప్పారు. పోలింగ్‌కు ముందు సర్వేలు, తరువాత ఎగ్జిట్‌పోల్స్ చెప్పాయి. అయినా, ఫలితం మాత్రం బీజేపీ హ్యాట్రిక్. ఇప్పుడు నెపాన్ని అందరూ భూపిందర్ సింగ్ హుడా మీదకు నెట్టేయవచ్చు. విజయాన్ని అమిత్ షా వ్యూహరచనకు అంటగడుతున్నప్పుడు, ఓటమికి మాత్రం రాహుల్, ఖర్గే ఎందుకు బాధ్యులు కారు? ఇక్కడ సమస్య హర్యానాలో స్థానికంగా ఏ కారణాలు పనిచేశాయి, సామాజికవర్గాల ఏ కూడికలు, తీసివేతలు విఫలమయ్యాయి అన్నది కాదు. వేసుకోవలసిన ప్రశ్నలు ఇవి : హర్యానా విజయం తనకు అత్యవసరమని కాంగ్రెస్ ఎందుకు అనుకోలేదు? లోక్‌సభ ఎన్నికల్లో వ్యక్తమైన సానుకూలతను ఎందుకు జారవిడుచుకుంది? గెలిచే అవకాశం లేదని లోకం కోడై కూస్తున్నా, పట్టుదలగా బీజేపీ ఎట్లా గెలవగలిగింది? లోక్‌సభ ఎన్నికలలో నాలుగు మెట్లు కిందికి జారిన బీజేపీ, హర్యానా గెలుపుతో ఒక మెట్టు తిరిగి ఎక్కగలిగింది. ఈ విజయం, బీజేపీ శ్రేణులలో కొత్త ఉత్సాహం నింపుతోంది. ఎన్‌డీఏలో మిత్రపక్షాల ప్రాధాన్యాన్ని కుదించివేస్తోంది. మా ప్రాభవం తగ్గుతుందనుకుంటున్నారేమో, మళ్లీ మేం పూర్వ వైభవానికి వచ్చేస్తున్నాం.. అంటూ మిడిమిడి గెలుపులకే మూర్ఛపోయిన ప్రత్యర్థులను హెచ్చరిస్తోంది. తీసుకుంటే, హర్యానా ఫలితాల్లో కాంగ్రెస్‌కు తీవ్ర హెచ్చరిక దాగి ఉంది. ఆ ప్రమాదసూచిక ఒకరకంగా కాంగ్రెస్‌కు మేలుచేసేది, మేలుకొల్పేది! తప్పుల నుంచి నేర్చుకుని, దిద్దుబాటు చేసుకుంటుంది కాబట్టి బీజేపీ హర్యానాలో గెలిచింది అని కొందరు వ్యాఖ్యాతలు అంటున్నారు. అంత ఉదాత్తత ఆపాదించనక్కరలేదు కానీ, దారి సవరించుకునే పద్ధతి అయితే ఆ పార్టీకి ఒకటి ఉంది. ఫలితాలు తమకు ప్రతికూలంగా వచ్చినప్పుడు, లోపం ఎక్కడ ఉందో కనిపెట్టి, విరుగుడు ప్రయోగించడంలో బీజేపీ వ్యూహకర్తలు దిట్టలు. ప్రజలలో వ్యతిరేకతకు కారణమైన విధాన నిర్ణయాలను వెనక్కి తీసుకుని, తిరిగి వారిని ఆకట్టుకునే ప్రయత్నం బీజేపీ పెద్దగా చేయదు. ఒక్క రైతు చట్టాల విషయంలో మాత్రమే వెనుకంజ వేసింది. అదొకటే మినహాయింపు. ప్రజల దృష్టి నుంచి ఆత్మవిమర్శ చేసుకోవడం బీజేపీకి అలవాటు లేదు. అమిత్ షా వంటి బీజేపీ పెద్దలు చేసే ప్రతిక్రియలు ప్రధానంగా సామాజిక సమీకరణాలకు సంబంధించినవి. జాట్ కులస్తులు బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టి, జాటేతరులందరినీ తమ వైపుకుతిప్పుకోవడం బీజేపీ చేసింది. అటువంటప్పుడు, కాంగ్రెస్ ఏమి చేయాలి? తన వెనుక సమీకృతమైన జాట్ బలానికి తోడు, ఇతరులలో నుంచి కూడా గణనీయంగా రాబట్టుకోవాలి. దళిత నాయకురాలు శెల్జాను ప్రచారం నుంచి ఆమడదూరం పెట్టి కాంగ్రెస్ ఏ ఐక్యతను ప్రదర్శించగలిగింది? హర్యానాలో కూడా మతతత్వ వాతావరణం, దాన్ని మరింత ఉద్రిక్తం చేసిన సంఘటనల క్రమం ఉన్నది. కానీ, సాపేక్షంగాచూస్తే, బీజేపీ ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఆ రాష్ట్రంలో మతవిభజనను పెద్దగా ఉపయోగించుకోలేదు. కాకపోతే, తన పార్టీ వేదికల మీద నుంచి పదే పదే నిరసించే కులవిభజనను మాత్రం బాగా ఉపయోగించుకుంది. కాబట్టి, జాతీయస్థాయిలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉన్న రాజకీయ సంవాదానికి హర్యానాలో ఆస్కారం లేకపోయింది. బీజేపీ ప్రతివ్యూహాన్ని అర్థం చేసుకోలేకపోవడం, సృజనాత్మకమైన పద్ధతులతో ప్రచారం నిర్వహించకపోవడం, సంప్రదాయ నాయకత్వాన్నే పూర్తిగా విశ్వసించడం కాంగ్రెస్‌ను దెబ్బతీశాయి. తన పునరుజ్జీవనంలో హర్యానా ఒక కీలకమయిన, ఆవశ్యకమైన మజిలీ అన్న స్పృహ కాంగ్రెస్ పెద్దలకు లేకపోవడం అన్నిటి కంటె ఎక్కువ చేటు చేసింది.

# రెండో కుర్చీ

కుర్చీలో కూర్చోవడం ఒక్కటే ముఖ్యం కాదు! కూర్చున్న కుర్చీలో కుదురుకోవడమే చాలా ముఖ్యం! ఇంత ముఖ్యమైన విషయాన్ని విస్మరించి ముందుకు పోవడం ఎవరికైనా ఎంతో కష్టమవుతుంది. ఈ కష్టాన్ని ముందే కనిపెట్టకపోతే ఎవరూ కార్యసాధకులు కాలేరు. ఈ ముందు జాగ్రత్త ఉంది కనుకనే ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ ఒక కొత్త సంప్రదాయానికి తెర తీశారు. ముఖ్యమంత్రి కుర్చీ పక్కనే రెండో కుర్చీని వేయించి ఇది తన అధినేత అయిన అరవింద్ కేజ్రీవాల్ కోసమని సెలవిచ్చారు. ఇక నుంచి తను భరతుని వలె పరిపాలన సాగిస్తానని ప్రకటించారు. మళ్లీ ఎన్నికలకు వెళ్లేంత వరకు ఈ నాలుగు నెలలూ ఈ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. అంతేకాకుండా 'నన్ను సీఎంను చేసిన వ్యక్తిని సీఎంగా చేయడమే లక్ష్యంగా నేను పని చేస్తాను' అని ప్రతిన బూనారు. రాజకీయాలలో భక్తి కన్నా, భయం ఎక్కువ ప్రభావాన్ని చూపెడుతూ ఉంటుంది. అది కుర్చీ భయమే అయినట్లయితే ఇక అది మామూలుగా ఉండదు. ఆ భయం తాలూకు చర్యలు అనేక రూపాలలో బయిటకు వస్తుంటాయి. ఈ రెండో కుర్చీ వ్యవహారం కూడా అలాంటిదే అని గిట్టనివాళ్ళు గుసగుసలాడుతున్నారు. అయితే ఇల్లలుకగానే పండుగ అవుతుందా? కుర్చీలో కూర్చున్నంత మాత్రాన అంతా కులాసాగా సాగాలని గ్యారెంటీ ఉందా? ఒకవేళ అలా సాగాలని ఎవరైనా అనుకున్నా అలా సాగనిచ్చే వ్యవస్థ ఏదీ అక్కడ ఉండాలని లేదు కదా. కూర్చున్న వారిని చూసి కుతూహలపడే వారి కన్నా కుతకుతలాడే వాళ్ళ సంఖ్యే ఎక్కువగా ఉంటుంది. కూర్చున్న దగ్గర నుంచి వాళ్లను కూలదోసే ప్రయత్నం చేసే వాళ్లు కూడా పెరుగుతూ పోతుంటారు. కుర్చీ మౌనంగానే ఉంటుంది. కూర్చునే వ్యక్తి కూడా మౌనంగానే ఉండొచ్చు. కానీ అందులో ఆ వ్యక్తిని ప్రశాంతంగా కూర్చోనిచ్చే వాతావరణమే



చుట్టుపక్కల ఉండదు. అదిగో ఆ వాతావరణ ప్రభావం నుంచి పుట్టుకు వచ్చిందే ఈ ఆలోచన అని గిట్టని వాళ్లు చెవులు కొరుక్కుంటున్నారు. ఈమెది భయాన్ని మించిన జాగ్రత్త అనీ, అదిగో ఆ జాగ్రత్త నుంచి పుట్టుకు వచ్చిందే రెండో కుర్చీ ఆలోచన అని కూడా అంటున్నారు. తన కుర్చీకి ప్రమాదం రాకుండా ఉండడం కోసమే ఆమె 'ఆయన' కుర్చీని ముందుకు తీసుకువచ్చారని ఒక పుకారును పుట్టించి దట్టించి మరీ దేశం మీదకి వదిలేశారు. ఇది పైకి అధినేతపై భక్తి లాగా కనిపిస్తున్నప్పటికీ సారాంశంలో తన పదవికి ఎలాంటి ఢోకా లేకుండా చేసుకొనేందుకు చేపట్టిన ఇజ్రాయెల్ వాడిన 'ఐరన్ డోమ్' వంటి గట్టి భద్రతా వ్యవస్థ అనే అభిప్రాయాన్ని కూడా ప్రచారంలోకి తీసుకువచ్చారు. ఇక నుంచి తన పైకి ప్రత్యర్థులు విసిరే రాజకీయ క్షిపణి దాడులన్నిటినీ కూడా తాను అధినేతకు వేసిన రెండో కుర్చీ అడ్డుకుంటుందని ఆమె నమ్మకమై ఉంటుంది! ఆతిశీ చేసిన ఈ చర్య మనకు తమిళ రాజకీయాలను తలపునకు తెస్తున్నదికదూ! జయలలిత జైలుకు వెళ్ళిన ప్రతిసారీ అధికారాన్ని తన అనుంగు శిష్యుడు పన్నీరు సెల్వానికి అప్పగించడం- ఆయన కన్నీరు పెడుతూ ఈ కార్యాన్ని భుజాన వేసుకోవడం- మళ్ళీ 'అమ్మ' జైలు నుంచి బయటకు రాగానే పదవికి పన్నీరు పూత పూసి ఆమెకు పువ్వుల్లో పెట్టి మరీ అప్పగించడం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఏలుకోరా నాయనా అంటే ఈ ఏడుపు ఎందుకని అప్పుడు చాలా మంది ఆశ్చర్యపోయేవారు. కానీ ఆ ఏడుపు వెనక ఆతిశీకి ఉన్నటువంటి రెండో కుర్చీ లాంటి ఆత్మరక్షణ చర్యలు ఏవీ తనకు లేకపోయెకదా అనే బయటికి కనిపించని బాధ ఏదో ఆయనకు ఎంతో కొంత ఉండే ఉంటుంది. ఈ పదవి 'మూడు, నాలుగు నెలల' ముచ్చటే కదా అనే ఆయన ఆత్మఘోష అటువైపు చెవి యొగ్గి విన్నవాళ్లకు తప్ప ఇతరులెవరికీ వినిపించే అవకాశం లేదు. ఆతిశీ చేసిన రెండో కుర్చీ ప్రయోగం 'ఆప్' వర్గాలకు నచ్చితే నచ్చువచ్చు, కానీ అందరికీ ఎందుకు నచ్చుతుంది చెప్పండి? అందుకే ఆమె భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించింది అని కమలనాథులు ధ్వజమెత్తారు. అంతేకాకుండా రెండో కుర్చీ రాజ్యాంగ విరుద్ధమని కూడా ప్రకటించేశారు. దీనికి ప్రతిగా ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు ప్రతిదాడికి పూనుకున్నాయి. డబుల్ ఇంజన్ సర్కార్లు అవసరం అంటున్న చోట%-% డబుల్ కుర్చీ సర్కారు ఎందుకు ఉండకూడదని ఎదురు ప్రశ్నలు గుప్పించాయి. ఖాళీ కుర్చీ కనిపిస్తే ఎవరో ఒకరు కూర్చుంటారు. అట్లాంటిది అధికారంతో కూడిన ఖాళీ కుర్చీ కనిపించాక ఇక ఊరుకుంటారా? ఆ ఖాళీని పూరించేంత వరకు వాళ్లు ఎదుటివారికి ఖాళీ సమయాన్ని లేకుండా చేసేందుకే ముమ్మర ప్రయత్నం చేస్తారు. భారతీయ జనతాపార్టీ ఢిల్లీ శాఖ ఇక నుంచి ఆ పనిమీదే ఉండబోతోంది. వారికి భాజపా హై(పై)కమాండ్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి మరి!

## ఏక సభ్య న్యాయ కమిషన్ చైర్మన్ గా హైకోర్టు మాజీ జడ్జి డాక్టర్ జస్టిస్ షహీమ్ అఖ్తర్





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలు కోసం ఏర్పాటైన ఏక సభ్య న్యాయ కమిషన్ చైర్మన్ గా తెలంగాణ హైకోర్టు మాజీ జడ్జి డాక్టర్ జస్టిస్ షహీమ్ అఖ్తర్ గారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో ఎలాంటి చిక్కులు తలెత్తకుండా జస్టిస్ షహీమ్ అఖ్తర్ గారి కమిషన్ వచ్చే 60 రోజుల్లోగా సమగ్ర అధ్యయనం పూర్తి చేయాల్సిఉంది. రెండు రోజుల కిందట ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంత్రివర్గ ఉపసంఘం సూచనల మేరకు తక్షణం హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య న్యాయ కమిషన్‌ను నియమించాలని, 24 గంటల్లోగా కమిషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం తెలిసిందే.

# తెలంగాణలో ఇంకో 4 రోజులు వర్షాలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్..!!

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

రాష్ట్రంలో 4 రోజుల పాటు మోస్తరు వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది.పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్లు జారీ చేసింది.ఆదిలాబాద్,కుమ్రంభీం ఆసిఫాబాద్,భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం,నల్గొండ,సూర్యాపేట, వనపర్తి, జోగుళాంబ గద్వాల, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల ,నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల,మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, జనగామ, హనుమకొండ, వరంగల్,సిద్దిపేట, హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్గిరి, ములుగు,కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్లు జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. హైదరాబాద్ సిటీలోనూ రెండ్రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని పేర్కొంది.భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించడంతో అధికారులు అలర్ట్ గా ఉండాలని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ఆదేశించారు.హైడ్రా కమిషనర్, జోనల్ కమిషనర్లు,ఇంజినీరింగ్ సీఈ,ఎస్ ఈలతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

**-ఏపీలో దంచికొడుతున్న వానలు**

బంగాళాఖాతంలో మంగళవారం బలపడిన తీవ్ర



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అల్పపీడనం.. బుధవారం నాటికి వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఏపీలోని నెల్లూరు వద్ద కేంద్రీకృతమైన ఈ వాయుగుండం.. గురువారం ఉదయం పుదుచ్చేరి, నెల్లూరు మధ్యలో తీరం దాటొచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో ఏపీలోని నెల్లూరు, చిత్తూరు,అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమ వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి.ప్రకాశం,నెల్లూరు, చిత్తూరు,వైఎస్సార్ కడప జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పెన్నా నది పరివాహక ప్రాంత ప్రజలకు ముప్పు ఉండే అవకాశం ఉందని పేర్కొంది.ఇప్పటికే నెల్లూరు,ప్రకాశం,చిత్తూరు,కడప జిల్లాల వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి.తిరుమల ఘాట్ రోడ్లో కొండచరియలు విరిగిపడ్డాయి.దీంతో శ్రీవారి పాదాలు,ఆకాశగంగ,జాపాలి, పాపవినాశనానికి భక్తులను టీటీడీ అనుమతించట్లేదు.వరదల ప్రభావం ఉండడంతో వీఐపీ బ్రేక్ దర్శనాలనూ రద్దు చేశారు. రేణిగుంట విమానాశ్రయం రన్వేపైకి వరద నీరు చేరడంతో విమానాలను ల్యాండింగ్కు అనుమతించడం లేదు.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా?



ప్రజా స్వేచ్ఛ

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ కన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్, ప్రతిపాదించారు.. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ప్రస్తుత న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ కేంద్రానికి సిఫార్సు చేశారు.. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లయితే సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ ఖన్నా నియమితులవుతారు. నిబంధనల ప్రకారం..ఈ ప్రతిపాదనను ప్రస్తుత సీజేఐ లేఖ రూపం లో కేంద్ర న్యాయశాఖకు పంపిస్తారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలన కోసం పంపిస్తుం ది. ఆయన ఆమోదించిన తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయ మూర్తి బాధ్యతలను చేపడతారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వా త ఆ పదవిని చేపట్టడానికి ముందు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డి. వై. చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్. ప్రస్తుత ప్రధాన న్యాయబి మూర్తి జస్టిస్ డి.వై. చంద్ర చూడ్, పదవీకాలం ఈ ఏడాది నవంబర్ 11తో ముగుస్తుంది. ఆ మరుసటి రోజు అంటే నవంబర్ 12వ తేదీన జస్టిస్ ఖన్నా చీఫ్ జస్టిస్ గా బాధ్యతలను చేపట్టే ఛాన్స్ ఉంది. 6నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13వ తేదీన పదవీ విరమణ చేస్తారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# పోస్ట్ ఆఫీస్ కు సూచిక బోర్డు పెట్టాలి



ప్రజా స్వేచ్ఛ వెల్దండ,

వెల్దండ మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవనంలో కొనసాగుతోంది. గతంలో ఇక్కడే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ఉండేది, అయితే, అది ఇప్పుడు పోలీస్ స్టేషన్ ఆవరణలోకి మారిపోయింది. కానీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోర్డు మాత్రం అక్కడే ఉండిపోయింది. ప్రజకి అసలు తపాలా కార్యాలయం ఎక్కడ ఉంది అని అర్థం అవ్వలేదు. ఈ కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. అందువల్ల వెల్దండ మండల ప్రజలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోర్డును తొలగించి, పోస్ట్ ఆఫీస్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తా

**- కల్వకుర్తి నియోజకవర్గం లో బీటీ రోడ్ల ఏర్పాటుకు 200 కోట్లు మంజూరు .**

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

ప్రజా స్వేచ్ఛ ఆమనగల్లు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు .ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చెరువుతో రాష్ట్ర ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సీతక్క సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం లో బీటీ రోడ్ల నిర్మాణానికి ఆయా శాఖల నుండి 204 కోట్ల రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్ల మంజూరులో మాడుగుల ,కల్వకుర్తి మండలాలకు పెద్దపీట వేయగా ఆమనగల్లు,తలకొండపల్లి మండలాలను పూర్తిగా విస్మరించారు. కే ఎల్ ఐ డి 82 కాలువ అసంపూర్తి పనులు వారం రోజుల్లో పూర్తిచేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు త్వరలోనే కోర్టు పరిధిలో ఉన్న ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన స్థల వివాదానికి పరిష్కారం చూపించి విద్యార్థులకు



అందుబాటులోకి తీసుకువస్తానన్నారు . నియోజకవర్గంలోని రోడ్ల కనెక్టివిటీ కోసం రూపాయల 100 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు త్వరలోనే నిధులు విడుదలవుతాయి అని ఆయన తెలిపారు .కల్వకుర్తి నియోజకవర్గం లో రెండో విడత సమీకృత గురుకులలు ఆయన తెలిపారు . ఆమనగల్లులో స్కిల్స్ సెంటర్ త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో సహకారం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు .నియోజకవర్గాన్ని ప్రవణాలికాబద్ధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు కసిరెడ్డి .అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి 204 కోట్లు తెచ్చినందుకు పిసిసి కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ నారాయణరెడ్డిని శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీసింగ్, ఐఎన్టీయూసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, సేవాదళం అధ్యక్షుడు బాబా మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి బ్లాక్ ,పట్టణ ,మండల ,అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గట్టిఇప్పల పల్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు



ప్రజా స్వేచ్ఛ **కల్వకుర్తి, అక్టోబర్ 17**

తలకొండపల్లి మండలం గట్టిఇప్పల పల్లి గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మరియు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ హాజరై వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహించారు. అనంతరం రేణురెడ్డి, మండల కృష్ణయ్య గారి నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ రియల్ ఎస్టేట్స్ కార్యాలయాన్ని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ స్వామి, గ్రామ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఎదుల రాజు, నాయకులు మండల కృష్ణయ్య, రేణురెడ్డి, గుజ్జుల మహేష్, రాజేందర్, అశోక్, శ్రీను, మచ్చేంధర్, అనంత రాములు, రమేష్, అంజయ్య, రాజు, రమేష్, శేఖర్,

# వున్నం రామయ్యకు జల్లేపల్లి గ్రామ ప్రజల అంతిమ కన్నీటి వీడ్కోలు

**తిరుమలాయపాలెం అక్టోబర్ 17 పజా స్వేచ్ఛ**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామం సిపిఎం సీనియర్ నాయకులు ఉన్నం రామయ్య వారం రోజులుగా అనారోగ్యంతో ఖమ్మం లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కొడుకులు వెంకటేశ్వరరావు, మోహన్ రావు, కోటేశ్వరరావు, ఇద్దరు బిడ్డలు కలరు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీ నాయకులు జల్లేపల్లి ఆయన నివాసానికి పెద్ద ఎత్తున చేరుకుని రామయ్య పార్థివదేహానికి పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పినారు. సిపిఎం మండల కమిటీ కార్యదర్శి కొమ్ము శ్రీను ఆయనకు లాల్ సలాం చెబుతూ ఆయన పార్దేవదేహంపై పార్టీ జెండాను కప్పి పార్టీ తరఫున ఆయనకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండలకార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఆయన సిపిఎం పార్టీ నిర్మాణం కొరకు



గ్రామంలో ఆయన చేసిన సేవలు పార్టీ ఎన్నటికీ మరువలేదని పార్టీకి చేసిన సేవలు, గ్రామానికి పలు శాశ్విత అభివృద్ధి కార్యక్రమాల గురించి శ్రీను వివరించాడు. ఈ మధ్యకాలంలోనే ఎనిమిది లక్షల వ్యయంతో గ్రామ ప్రజలకు, తదితర గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా జల్లేపల్లి గ్రామంలో శ్రీరామ కళ్యాణ మండపం ఆయన తల్లిదండ్రుల పేరున నిర్మించారని శ్రీను చెప్పారు. ఉన్నం రామయ్య అంతిమయాత్రలో విషాద వదనముతో గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు అంతిమ కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ యొక్క కార్యక్రమాన్ని మొదటి నుండి చివరి వరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ దగ్గరుండి జరిపించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భాష బోయిన వీరన్న, పోట్ల జగదీష్, దీవెల శ్రీనివాస్, పొట్ల వాసుదేవరావు, నాగండ్ల రాము, గాదరి బాబు, కనమర్లపూడి శ్రీనివాస్, గడ్డం ఎంకన్న, మహేందర్, మట్టా సుధాకర్, వాసయ్య, సూర్యచంద్రం, జలంగి నగేష్, మేకల సైదులు,పొట్ల నాగేశ్వరరావు, మట్ట కృష్ణారావు, తమీర వెంకటరెడ్డి, కళామి, తదితరులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## పాఠశాలలో ఆవరణలో వర్షపు నీరు విద్యార్థులు తరగతిలోకి చేరుకునేది ఎలా?



**పజా స్వేచ్ఛఅక్టోబర్ 17 గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం ప్రైమరీ స్కూల్లో నిన్నటి రోజున అల్ప పీడన ప్రభావంతో భారీ వర్షం కురవడంతో పాఠశాల ఆవరణలో నీరు చేరి చెరువును తలపించే విధంగా ఉంది దినికి కారణం మారుస్తున్న పరిస్థితులకు అనుగుణంగా అట్టి పాఠశాల ఆవరణంలో మొరముగాని లేదా మట్టి గాని రోడ్డు కంటే హైటు పోయకపోవడం ద్వారా వరద ప్రభావంతో లోతుగా ఉన్న పాఠశాల ఆవరణలోకి రావడం జరుగుతుంది పాఠశాల గదిలోకి వెళ్లాలంటే భయపడతావున్నారు అదేవిధంగా అట్టి బురద నీటిలో నుండి మంచినీటి కోసం టాయిలెట్ కోసం అంటే నీళ్లలో నుంచి వస్తున్నప్పుడల్లా కాళ్లు చెడిపోయి పుల్లుగా మారిన సందర్భాలు అనేక ఉన్నందున తక్షణమే స్థానిక ప్రజాప్రతినిధులు గాని లేదా సంబంధిత అధికారులు గానీ అట్టి బొందలో మరం పోయించి విద్యార్థుల బాధలను తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## 27వ తేదీన పిండిప్రోలులో జరిగే సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు పిలుపు




**తిరుమలాయపాలెం అక్టోబర్ 17 పజా స్వేచ్ఛ**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సిపిఎం మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క సభలో జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ విస్తరణ కోసం ఈ మూడు సంవత్సర కాలంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసిన పార్టీ సిపిఎం పార్టీని దేశం రాష్ట్రం జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి పార్టీ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు అమరవీరుల త్యాగాలతో ఏర్పడ్డ ఎర్రజెండా వారి వారసత్వం తీసుకొని ముందుకు పోవాలని పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాభుల సుధాకర్ అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ మిగినాటి వెంకట్రావు తుళ్లూరు నాగేశ్వరరావు కొలిచలం స్వామి దాసరి మహేందర్ దిండు మంగపతి ఇప్పుల పుష్పవతి బండారి సైదులు కోట ఉపేందర్ రెడ్డి పప్పుల ప్రసాద్ రేపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## జల్లేపల్లి లో తొలితరం కలం యోధుడు జర్నలిస్ట్ షోయబ్ ఉల్లాఖాన్ జయంతి వేడుక

**తిరుమలాయపాలెం పజా స్వేచ్ఛ అక్టోబర్ 17**

అసమాన కలం యోధుడు తొలితరం జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, షోయబుల్లాఖాన్ స్వగ్రామమైన సుబ్లేడ్ నివాసి, తిరుమలాయపాలెం మండల వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు, మన జ్యోతి రిపోర్టర్ కామల్ల వీరయ్య అన్నారు. గురువారం మండల సభ్యుల ఆధ్వర్యంలో అసమాన కలం యోధుడు, నిజాం ప్రభుత్వ పాలనకు ఎదురు నిలిచి అక్షర తూటాలను పేల్చిన తొలితరం ఉద్యమ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఆయన పుట్టిన గ్రామం ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం సుబ్లేడ్ లో జన్మించినందుకు నేను ఎంతో సంతోషపడుతున్నానని నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి కథనాలు రాసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా




తీసుకొని కథనాలు రాయాలని ఆయన అన్నారు షోయబుల్లాఖాన్ 1920 అక్టోబర్ 17న సుబ్బలేడు గ్రామంలో జన్మించాడని ఆయన తండ్రి హబీబుల్లాఖాన్ నిజాం ప్రభుత్వంలో రైల్వే శాఖల పనిచేసిన అతి పేద కుటుంబమని ఈ సందర్భంగా వీరయ్య తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వి రిపోర్టర్ గాదరి బాబు మాట్లాడుతూ ఇటీవల హైకోర్టు కూడా జర్నలిస్టులు ప్రభుత్వాలను ప్రశ్నించిన వారే నిజమైన జర్నలిస్టులని ప్రభుత్వాలను విమర్శించే కథనాలు రాసే హక్కు జర్నలిజానికి జర్నలిస్టులకు ఉందని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ విమర్శిస్తూ కథనాలు రాసే వారిపై కేసులు పెట్టడం గాని వారిని భయభ్రాంతులకు గురి చేయడం గాని వారిని తిట్టడం గాని చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తీర్పునివ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారే నిజమైన కలం కార్మికులని ప్రతి ఒక్కరూ షోయబ్ ఉల్లాఖాన్ ను ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మన జ్యోతి రిపోర్టర్ కామల్ల వీరయ్య పృథ్వి రిపోర్టర్ గాదరి బాబు, శ్రీను వెంకన్న సతీష వంశి రాజు వీరస్వామి మణి తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ వర్గీకరణ డ్రామాను ఆపు

**పజా స్వేచ్ఛ అక్టోబర్ 17 గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీ రావుపేట మండల కేంద్రంలో మాలల ఐక్యవేదిక మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మరియు మాల మహానాడు జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా బాధ్యులు మల్యాల రాజు వీర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 341 ప్రకారంగా హార్టికల్ చెప్పినప్పటికీ కూడా బిజెపి పార్టీ మతోన్మాద పార్టీతో చేతులు కలిపిన మందకృష్ణ మాదిగ మోడీ మెప్పుకోసం మాల మాదిగల మధ్య విభజన చిచ్చు పెడుతూ మాదిగలు అంటే మాలలు ద్వేషించే విధంగా మాదిగలు అంటే మాలలు ద్వేషించే విధంగా ప్రవర్తిస్తూ తన పబ్బం కడుక్కోవడం జరుగుతుంది ఒకపక్క మోడీ ప్రభుత్వం మెల్లమెల్లగా రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రక్రియ అదే విధంగా జనాభాకు అనుగుణంగా ఆనాటి పరిస్థితుల్లో ఉన్న



జనాభాకు 15% కన్నీటి పరిస్థితుల్లో దళితుల జనాభా 20 శాతం ఉన్నప్పటికీ కూడా రిజర్వేషన్ శాతాన్ని పెంచుమని చెప్పకుండా వర్గీకరణ చేయండి అని చెంబు డిమాండ్ చేయడం వెనుక అన్నదమ్ముల్లాగా మాల మాదిగ కలిసి ఉండి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేస్తున్న సమయంలో చంద్రబాబు నాయుడు తన స్వార్థం కోసం ఎమ్మార్పీఎస్ స్థాపించి మందకృష్ణ మాదిగను వాడుకొని అంబేద్కర్ సంఘంలో భూస్థాపితం చేసిన వ్యక్తి ఈనాడు దేశవ్యాప్తంగా EWS పేరుతో ఏడు శాతం ఉన్న ప్రజలకు 10 శాతం రిజర్వేషన్లు పెంచినట్టు ఎస్సీల జనాభా కు అనుగుణంగా 15% నుంచి 20 శాతానికి పెంచమని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయకపోవడం విషయంలో ఎందుకు మాట్లాడటం లేదో తెలియచేయాలని ప్రశ్నించడం జరిగింది అదేవిధంగా మందకృష్ణ మాదిగ చేస్తున్న వర్గీకరణ వాదాన్ని మాదిగ మాదిగ ఉపకుల మేధావులు విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు కాబట్టి ఇకనైనా వర్గీకరణ డ్రామాను ఆపి రిజర్వేషన్ పెంపు కోసం ఉద్యమం చేయు నీ వెనుక మేము కూడారావడానికి సిద్ధమని తెలియజేస్తూ నువ్వు ఏది ఏం చేసినా ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ సాధ్యం కాదని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోశల చంద్రం బరిగేల జీవన్ తుమ్మల శ్రీకాంత్ దోసల రవి తోడేటి సుదర్శన్ దోసల శంకర్ టేకుమల్ల చిన్న తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలతో నీట మునిగిన వరి పొలాలు అన్నదాత గుండెలు గుబ్బేలు



**పజా స్వేచ్ఛ అక్టోబర్ 17 గంభీరావుపేట**

బంగాళాఖాతంలో ఏర్పాటు నలపబడిన ప్రభావంతో తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పరిధిలో నిన్న రాత్రి ఆకస్మాత్తుగా కుంభవృష్టిగా కురిసిన వాన వల్ల పొలాలు కోయలేని పరిస్థితి దాపురించింది ఆరుగాలం కష్టపడి లక్షల రూపాయలు వెచ్చించి పండించిన వరి పంట చేతుకు వచ్చే టైంలో అకాల వర్షాలు కురవడం ద్వారా వరి పంట నేలకొరకడం లేదా వడ్ల గింజలు రాలిపోవడంతో అన్నదాతలు హరిగోశ పడుతున్నారు ఇప్పటికైనా వర్షాలు కురువద్దని చేతులెత్తి ఆకాశం వైపు దేవుని ప్రార్థిస్తా ఉన్నారు ఇలాగే వర్షం కురిస్తే ఒక గింజ కూడా కోసే పరిస్థితి ఉండదు

## వరి ధాన్యం కొనుగోలు రివ్యూ సమావేశం

-నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య

**ఆలేరు అక్టోబర్ 17: పజా స్వేచ్ఛ**

వరి ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం రోజు సంబంధిత అధికారులతో ఆలేరు క్యాంపు కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, అడిషనల్ కలెక్టర్, ఆర్డిఓ తో పాటు ఇతర జిల్లా స్థాయి నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.



# సమాజంలో.కవులు, కళా కారుల పాత్ర కీలకం





**-శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**

**-కవులను ఘనంగా సత్కరించిన జగదీశ్వర్ గౌడ్**

**-శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి ఆధ్వర్యంలో అలరించిన కవి సమ్మేళనం, ఇష్టాగోష్టి**

**శేరిలింగంపల్లి అక్టోబర్ 17 ప్రజా స్వేచ్ఛ/** సమాజాన్ని చైతన్యవంతంగా తీర్చిదిద్ది,ప్రజలను విజ్ఞానవంతులుగా చేసేందుకు కవులు,కళాకారుల పాత్ర కీలకమైనదని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల హుడా కాంప్లెక్స్ లో శేరిలింగంపల్లి సాహితీ,సాంస్కృతిక కళా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం కవి సమ్మేళనం,కవుల ఇష్టా గోష్టి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో ప్రజలను అన్ని రంగాల్లోనూ చైతన్యవంతం చేసేందుకు కవులు కళాకారులు రచయితలు ప్రముఖ పాత్ర వహించడం జరుగుతుందన్నారు.సమాజంలో జరుగుతున్న అవినీతి,అన్యాయాలను ప్రశ్నించడం,ఉద్యమించటం కవులు, కళాకారుల పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఎందరో కవుల స్ఫూర్తితో ప్రపంచం సంస్కరించబడుతూ ముందుకు సాగుతుందని ఆయన వెల్లడించారు.అనంతరం శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి గౌరవ అధ్యక్షురాలు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి సభాధ్యక్షులుగా వ్యవహరించగా అధ్యక్షులు మోటూరి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా ఆధ్వర్యంలో కవుల ఇష్టాగోష్టి కార్యక్రమం జరిగింది.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్ , ప్రముఖ పారిశ్రామికవేత్త వినోద్ గౌడ్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాడిబోయిన రామస్వామి యాదవ్ ప్రభృతులు హాజరై శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి భవిష్యత్తు కార్యాచరణ, సాహిత్య, సాంస్కృతిక కళా వికాసం, అభ్యున్నతి అనే అంశంపై డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు,,భమిడిపాటి వెంకటేశ్వరరావు,, డాక్టర్ దూత రామకోటేశ్వరరావు, సుమ చంద్ర ,డి.వి.ఆర్.మూర్తి, సి హెచ్. రంగనాయకమ్మ, కొలచన విజయభారతి,కండే సుప్రియ, సత్యవీణ మొంద్రేటి,మోదేపల్లి శీనమ్మ, ఉషారాణి ,కవి మొగలిమాల,గుండ్ల నారాయణ, కందూరు చంద్రప్రకాష్ గుప్త పలువురు కవులు, కళాకారులు తమ సలహాలు,సూచనలను అందించారు. సంస్థ ఉపాధ్యక్షులు జేవి కుమార్ వందన సమర్పణ చేశారు,ప్రముఖ కవి దూత రామ కోటేశ్వరరావు రచించిన సభకు నమస్కారం పుస్తకాన్ని అతిధులు ఆవిష్కరించారు. అనంతరం కవి సమ్మేళనం, ఇష్టాగోష్టి కార్యక్రమంలో పాల్గొన్న కవులను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలువురు కవులు,కళాకారులు రచయితలు పాల్గొన్నారు.

# కఠిన చట్టాలతోనే మానవ అక్రమ రవాణా అడ్డుకోవాలి

**ప్రజా స్వేచ్ఛ/** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికీ సమాజాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత హేయమైన మానవ అక్రమ రవాణా వ్యారానికి అడ్డుకట్ట వేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి. సంతలో పశువులను వస్తువులను అమ్మినట్లు మనుషులకు వెల కట్టి విక్రయించే విధానాన్ని23 వ రాజ్యాంగ అధికరణం నిషేధించినప్పటికీ ప్రభుత్వాలలో అమలు చేయాలన్న క్రియా శీల సంకల్పం కొరవడం వల్ల ఈ వ్యారం అప్రతిహతంగా కొనసాగుతుంది. మానవ అక్రమ రవాణా ద్వారా వ్యభిచారం' వెట్టి చాకిరి బిక్షాటన 'అవయవాలను దొంగిలించడం కోసం బాలలను మహిళలను మాయం చేసే మాఫీయా రాజ్యమేలుతుంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు మానవ అక్రమ రవాణా 2019బి2021సం" రాల మధ్య కాలంలో దేశంలో అదృశ్యమైన బాల బాలికలు మహిళలు 13 లక్షలకు పైగా వున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించిన గణాంకాల పట్ల సామాజిక ఆర్థికవేత్తలు విశ్లేషకుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నగరాల్లో మహిళల మిస్సింగ్ కేసులు పిల్లల అపహరణ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. పోలీస్ రికార్డుల్లో కి రాని కేసులు అనేక సంఖ్యలో వున్నాయి.దేశములో పలు రాష్ట్రాలలో మానవ అక్రమ రావాణా వ్యాపారం చాప కింద నీరులా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ 'బీహార్ రాష్ట్రాలలో అత్యధిక కేసులు నమోదు అయినట్లు నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ జరిపిన అధ్యయనంలో తేలింది.మానవ అక్రమ రవాణా సర్వే తప్పి పోయిన బాలలు చాలా మంది ఇటుక బట్టిలలో బాల కార్మికులుగా వీధి బాలలుగాబస్టాండులో రైల్వే స్టేషన్లు ఫుట్పాతుల్లో బిక్షాటన చేస్తున్నారు. అక్రమ రావాణా కు గురైన వారు బిక్షాటన 'బి దొంగతనం వ్యభిచారం వృత్తుల్లో ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. కిరాతకుల చెరలో చిక్కుకొని శారీరక మానసిక లైగింక హింసకు గురౌతున్నారు. అల్పవేతనాలకు ఎక్కువ పనిగంటలు అసంగటిత ప్రైవేట్ రంగములో దుర్భర పరిస్థితుల్లో పనిచేస్తూ అనారోగ్యానికి అల్ప పౌస్తికాహారానికి గురౌతున్నారు. వీరి సంఖ్య దేశములో సుమారు 2కోట్ల పైగా వున్నారని అంచనా ప్రపంచ దేశాలు మానవ అక్రమ రవాణా నియంత్రణ చర్యలు ప్రపంచ వ్యాప్తంగా మానవ అక్రమ రావాణా ను ఉక్కుపాదంతో నియంత్రిస్తుంటే మన దేశంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు ఉదాసీన తను ప్రదర్శిస్తున్నాయి. మనుషుల తరలింపు లైంగిక.హింస దోపిడీ అక్రమ నిర్బంధం శ్రమ దోపిడీకి పాల్పడిన కేసుల్లో కఠినశిక్షలు విధిస్తున్నారు సింగపూర్ ఆస్ట్రేలియా కెనడా ఫిల్లిపెన్స్ .ఆస్ట్రియా దేశాల్లో మానవ అక్రమ రావాణా నిర్మూలనకు న్యాయవాదులకు న్యాయ. మూర్తులకు పోలీస్ అధికార్లకు ప్రభుత్వ అధికార్లకు కావలసిన శిక్షణ అందిస్తున్నారు పెద్ద ఎత్తున పరిశోధన వ్యూహాలను అమలు చేస్తున్నారు. సుప్రీమ్ కోర్ట్ సూచన అమలుఎ మహిళా అభ్యుదయం బాలల సమగ్ర అభివృధి మాటలకే పరిమితమైంది ఓట్ల మీద చూపిన శ్రద్ధ మానవ అభివృధి పట్ల చూపడం లేదు. ప్రభుత్వాల వద్ద రాజకీయ సంకల్పం లోపించింది .భారత దేశ ప్రభుత్వం మానవ అక్రమ రావాణా ను అడ్డుకోవడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న సుప్రీమ్ కోర్టు సూచన అమలుకు నోచుకోకవడం శోచనీయం. పేదరికం మానవ అక్రమ రవాణా దేశములో పేద మధ్య తరగతి యువతులను దారిద్రరేఖ కింద జీవిస్తున్న పేద బలహీన' తాడిత పీడిత 'వర్గాల గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగం ఆశ మాయ మాటలతో అక్రమ రావాణా వ్యాపారం చేస్తున్నారు. మానవ అక్రమ రావాణా మాఫియా గా ఏర్పడి పిల్లలను మహిళలను విదేశాలకు విక్రయిస్తున్నారు. కఠిన శిక్షలు మానవ అక్రమ రావాణా శారీరక మానసిక హింసకు పాల్పడిన వారికి పడే శిక్షలు 15 శాతానికి మించడం లేదని అధ్యయనంలో వెల్లడైంది.

ప్రభుత్వం ఒక వ్యక్తిని హత్య చేస్తే విధించే శిక్షలు మానవ అక్రమ రావాణా కు పాల్పడిన.వారికి వర్తింప చెయ్యాలి.చట్టసభల్లో మహిళలకు సీట్లు రిజర్వేషన్స్ అమలు చెయ్యాలి మెరుగైన మహిళా భద్రత రక్షణ సంక్షేమం అభివృధి పునరావాస చర్యలు ప్రభుత్వం చేపట్టాలి.మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి పాటశాల కళాశాల స్థాయిలో మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి .యూనివర్సిటీలలో ఊమెన్ డెవలప్మెంట్ స్టడీస్ కోర్సు ప్రవేశ పెట్టి మహిళా సామాజిక ఆర్థిక రాజకీయ వికాసం కోసం పరిశోధన అధ్యయనం చేపట్టాలి.అభివృద్ధితో మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి ఆర్థిక వ్యవస్థలో పేదరికం 'నిరుద్యోగం నిరక్షరాస్యత ' ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను' వలసలు లింగ వివక్ష 'ప్రాంతీయ అసమానతలు అరికట్టే ఆర్థికాభివృద్ధి వ్యూహాలను ప్రణాళికను రూపొందించి ప్రజల జీవన నాణ్యత ప్రమాణాలను పెంచాలి ఆర్థిక సామాజిక పంపిణీ న్యాయం చేకూర్చాలి. సామాజిక ఉద్యమం గ్రామస్థాయిలో గ్రామసభ తల్లుల సంఘాలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ఎన్'ఎస్'ఎస్ పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మానవ అక్రమ రవాణా అడ్డుకోవడానికి ప్రజల భాగస్వామ్యంతో సామాజిక ఉద్యమాన్ని నిర్వహించాలి . పోలీస్ రెవెన్యూ న్యాయ నిపుణుల సమన్వయము తో మానవ అక్రమం రావాణా కు అడ్డుకట్ట వేయాలి. ప్రభుత్వాలు మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వచ్చే హేయమైన అమానుష మానవ అక్రమ రావాణా వ్యాపారాన్ని కఠిన చట్టాల కార్యాచరణతో అరికట్టాలి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు

# మోహన్ ను శాలవతో సత్కరించి,ప్రత్యేకంగా అభినదించారు.



**కూకట్ పల్లి అక్టోబర్ 17, ప్రజా స్వేచ్ఛ/** కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ కి చెందిన కురీపి కుమారుడు సుజిత్ మోహన్ కు ఇటీవల నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ డాక్టరేట్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ మొదలగు అవార్డులు రావడంతో సుజిత్ మోహన్ ను శాలవతో సత్కరించి,ప్రత్యేకంగా అభినదించారు.ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక లక్ష్యం పెట్టుకొని విజయం సాధించాలని, లక్ష్యం నెరవేరే వరకు విశ్రమించకూడదు అని, ఇదే స్ఫూర్తిని ఇంకా ముమ్ముందు కొనసాగించాలని పి ఎస్ సి చైర్మన్ గాంధీ కోరారు. విద్యార్థులు, యువత తాము ఎంచుకున్న మార్గాలలో కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , ఎంచుకున్న మార్గాలలో సడలని పట్టుదల , కృషి ఉంటె సాదించలేనిది ఏది లేదు అని ,భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు వారి పిల్లల అభిరుచులకు తగ్గట్టు శిక్షణ ఇప్పిస్తే వారు ఎంచుకున్న రంగాలలో అద్భుత ఫలితాలు సృష్టిస్తారు అని ,ఉన్నత శిఖరాలను అధిరోహించి మన దేశ ఖ్యాతిని నలుదిక్కుల విశ్వవ్యాప్తం చేస్తారని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమములో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, ఎల్లం నాయుడు, సతీష్ గుప్త, శ్రీకాంత్,సునీల్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17, ప్రజా స్వేచ్ఛ/** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు వినతులు, ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రథమ కర్తవ్యం

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 ప్రజా స్వేచ్ఛ/** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 61 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పార్కు సుందరీకరణ, ఓపెన్ జిమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా 10వ వార్డులో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కు సుందరీకరణ, 14వ వార్డులో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ ఏర్పాటు, 15వ వార్డులో 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం, 17వ వార్డులో 24 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం



**కూకట్ పల్లి అక్టోబర్ 17, ప్రజా స్వేచ్ఛ/** మూసాపేట్ భవానీ నగర్ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 25 వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో పాటు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌసుద్దీన్, అంబటి శ్రీనివాస్, రాజు, వేణు, యాదగిరి, రాము, విష్ణు, అరుణ్, జైరాజ్, వినోద్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నీట మునిగిన వరి పొలాలు అన్నదాత గుండెలు గుబ్బేలు



**ప్రజా స్వేచ్ఛ/: అక్టోబర్ 17 గంభీరావుపేట** బంగాళాఖాతంలో ఏర్పాటు నలపబడిన ప్రభావంతో తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పరిధిలో నిన్న రాత్రి ఆకస్మాత్తుగా కుంభవృష్టిగా కురిసిన వాన వల్ల పొలాలు కోయలేని పరిస్థితి దాపురించింది ఆరుగాలం కష్టపడి లక్షల రూపాయలు వెచ్చించి పండించిన వరి పంట చేతుకు వచ్చే టైంలో అకాల వర్షాలు కురవడం ద్వారా వరి పంట నేలకొరకడం లేదా వడ్ల గింజలు రాలిపోవడంతో అన్నదాతలు హరిగోశ పడుతున్నారు ఇప్పటికైనా వర్షాలు కురువద్దని చేతులెత్తి ఆకాశం వైపు దేవుని ప్రార్థిస్తా ఉన్నారు ఇలాగే వర్షం కురిస్తే ఒక గింజ కూడా కోసే పరిస్థితి ఉండదు

బిజినెస్

# ఒకేరోజు బజాజ్ ఆటో షేర్లు భారీగా పతనం..

**-కరోనా సంక్షోభం తర్వాత తొలిసారిగా..!**




ట్రేడింగ్‌లో గురువారం బజాజ్ ఆటో షేర్లు భారీగా పతనమయ్యాయి. దాదాపు 13శాతానికిపైగానే నష్టపోయాయి. కరోనా మహమ్మారి అంటే మార్చి 2020 తర్వాత కంపెనీకి చెందిన షేర్లు ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. కంపెనీ షేర్లు పడిపోవడానికి ప్రధాన కారణం పండుగ సీజన్‌లో అంచనా వేసిన దానికంటే తక్కువ అమ్మకాలు సాగడమేనని తెలుస్తున్నది. మధ్యాహ్నం 3.30 గంటల వరకు కంపెనీ షేర్లు 1523.25 పాయింట్లు తగ్గి రూ.10,093.50 వద్ద ముగిసింది. బజాజ్ ఆటో షేర్ల పతనం ద్విచక్ర వాహనరంగానికి ఆందోళన కలిగించే అంశమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే, హీరో మోటాకార్ప్ షేర్లు 3.39శాతం తగ్గి రూ.5,214.95 వద్ద ముగిసింది. టీవీఎస్ మోటార్ కంపెనీ షేర్లు 3.43శాతం పతనమై రూ.2,679 వద్ద ముగిసింది. బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేశ్ బుధవారం మాట్లాడుతూ అక్టోబర్-నవంబర్ పండుగ సీజన్‌లో మోటార్ సైకిల్ విక్రయాలు ఒకటి నుంచి 2శాతం పెరుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. అయితే, ద్విచక్ర వాహన రంగం 5శాతం నుంచి 6శాతం అమ్మకాలు పెరుగుతాయని అంచనా వేయగా.. తక్కువగా పెరుగుతాయని ప్రకటించారు. ఈ క్రమంలో ఊహించినదాని కంటే తక్కువ అమ్మకాలు జరిగే జరుగుతున్నాయన్న అంచనాలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ని నిరాశకు గురి చేశాయి. కేవలం బజాజ్ ఆటో షేర్లు మాత్రమే కాకుండా హీరో మోటోకార్ప్, టీవీఎస్ మోటార్ తదితర కంపెనీల షేర్లు సైతం 5శాతం వరకు పడిపోయాయి. బజాజ్ ఆటోలో పెట్టుబడులపై ఇన్వెస్టర్లు అచితూచి వ్యవహరించగా.. మొత్తం మార్కెట్ సెంటిమెంట్‌ని ప్రభావితం చేసింది. సాధారణంగా భారతీయులు పండుగ సీజన్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు. అయితే, ఇటీవల పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ముఖ్యంగా కూరగాయలు, పప్పుల ధరల పెరుగుదల నేపథ్యంలో జేబులపై భారీ ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో కొనుగోలుదారులకు కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని రిటైలర్లు ఇటీవల తమ నివేదికలో వెల్లడించారు. ఇక త్రైమాసిక ఫలితాల్లో బజాజ్ ఆటో ఇచ్చిన లాభాల వృద్ధి, మార్జిన్ సమాచారం మార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ.. కంపెనీ షేరు ఇప్పటికే హై వాల్యుయేషన్‌తో ట్రేడవుతుండడంతో మరింత వృద్ధికి అవకాశం లేకుండాపోయిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని.. ఈ క్రమంలో షేర్లు అమ్ముడవుతున్నాయనన్నారు. ఇది కేవలం బజాజ్ ఆటోకే సవాల్ కాదని.. రాబోయే కాలంలో పరిశ్రమపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఉద్యోగులకు షాక్.. మెటా మరోసారి లేఆఫ్స్




రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో మొదలైన లేఆఫ్స్ సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతోంది. తొలుత మాంద్యం భయాలతో ఉద్యోగులను ఎడాపెడా పీకేసిన సంస్థలు.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, రియాలిటీ ల్యాబ్స్ కోసం పనిచేస్తున్న టీమ్‌లతో సహా మెటా వర్స్ అంతటా లే ఆఫ్స్‌ను ప్రకటించింది. అయితే, ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్.. వంటి వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనున్నట్లు తెలుస్తోంది. కాగా, మెటా ఇప్పటికే పలుసార్లు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2022లో ఏకంగా 11 వేల మందిపై వేటు వేసింది. ఇక గతేడాది రెండు విడతల్లో సుమారు 10 వేల మందిని ఇంటికి సాగనంపింది. ఇప్పుడు తాజాగా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధం కావడం టెక్ ఉద్యోగులను కలవరానికి గురి చేస్తోంది. లేఆఫ్స్ గురించి ఇప్పటికే సదరు ఉద్యోగులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మళ్లీ పెరిగిన గోల్డ్ రేట్.. ఎంతంటే.



మరికొద్ది రోజుల్లో కార్తీక మాసం ప్రారంభం అవబోతుంది. పూజలు, వ్రతాలతో మహిళలు బిజీగా ఉంటారు. దాంతోపాటు పెళ్లిళ్లు, శుభకార్యాలు కూడా ఉంటాయి. ఇంకేముంది బంగారం ధరలకు రెక్కలొస్తాయి. గత రెండు, మూడు రోజుల నుంచి తగ్గుతూ వస్తోన్న బంగారం ధర క్రమంగా పెరుగుతోంది. గురువారం తెలుగు రాష్ట్రాలు, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. పదండి.

**పెంపు, తగ్గింపు ఇలా..**

బంగారం స్వచ్ఛతను క్యారట్లలో లెక్కిస్తారు. క్యారెట్ విలువ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత పెరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా బంగారం ధరల పెరుగుదల, తగ్గుదల ఉంటుంది. బంగారాన్ని భారత దేశం దిగుమతి చేసుకుంటుంది. దాంతో డాలర్ మారకపు విలువ ఆధారంగా బంగారం ధరలు ఉంటాయి.

**హైదరాబాద్‌లో ఇలా**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 72,200గా ఉంది. మేలిమి బంగారం ధర రూ.78,840గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.71,750 ఉండగా, మేలిమి బంగారం ధర రూ.75,875గా ఉంది. విశాఖపట్టణంలో ఆర్నమెంట్ బంగారం ధర రూ.71,400గా ఉండగా, మేలిమి బంగారం ధర రూ.77,600గా ఉంది. చెన్నైలో ఆర్నమెంట్ బంగారం ధర రూ.71,400గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.94,531గా ఉంది. విజయవాడలో 93,600, విశాఖపట్టణంలో 94 వేలు, చెన్నైలో లక్ష 3 వేలుగా ఉంది.

# టీమిండియా మరో చెత్త రికార్డు

**-న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో ఘోర వైఫల్యం**

**-46 పరుగులకే ఆలౌట్ అయిన బ్యాటర్లు**




బెంగళూరు,

స్వదేశంలో తిరుగులేదని భావిస్తున్న భారత్‌కు న్యూజిలాండ్ బౌలర్లు షాక్ ఇచ్చారు. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 31.2 ఓవర్లలోనే 46 పరుగులకే ఆలౌటైంది. ఐదుగురు బ్యాటర్లు డకౌట్ కావడం గమనార్హం. ఇద్దరు మాత్రమే డబుల్ డిజిట్ స్కోరు చేశారు. రిషభ్ పంత్ (20), యశస్వి జైస్వాల్ (13) కాసేపు పోరాడారు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు, ఓరౌర్కీ నాలుగు వికెట్లు పడగొట్టగా.. టిమ్ సౌథీ ఓ వికెట్ తీశాడు. గత రెండు రోజులుగా వర్షం పడటంతో పిచ్ బౌలర్లకు మంచి సహకారం అందించింది. ఆరంభం నుంచే కివీస్ పేసర్లు కట్టుదిట్టంగా బంతులేశారు. ఓపెనర్లు రోహిత్ శర్మ (2), యశస్వి జైస్వాల్ (13) ఆచితూచి ఆడారు. దాదాపు ఆరు ఓవర్లపాటు వికెట్ ఇవ్వలేదు. కానీ, రోహిత్ ఎటాకింగ్ చేసి కివీస్ బౌలర్లను దెబ్బ కొడదామని భావించాడు. కానీ, సీనియర్ బౌలర్ సౌథీ ఇన్‌స్వింగర్‌తో రోహిత్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లీ (0), సర్ఫరాజ్ ఖాన్ (0) కివీస్ ఫీల్డర్ల దెబ్బకు పెవిలియన్‌కు చేరక తప్పలేదు. వారు ఇచ్చిన క్యాచ్‌లను అద్భుతంగా ఒడిసిపట్టారు. రిషభ్ పంత్ (20)తో కలిసి యశస్వి జైస్వాల్ వికెట్ పతనాన్ని అడ్డుకొన్నాడు. దాదాపు 11 ఓవర్లపాటు వికెట్ ఇవ్వలేదు. అయితే, యశస్వి ఏకాగ్రత కోల్పోయి ఔటయ్యాడు. ఇక ఆ తర్వాత భారత ఇన్నింగ్స్ కుప్పకూలడానికి మరింత సమయం పట్టలేదు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లే పెవిలియన్‌కు చేరారు. ఆఖర్లో సిరాజ్ (4) బౌండరీ కొట్టాడు. మొత్తం ఇన్నింగ్స్‌లో ఇది నాలుగో బౌండరీ మాత్రమే. రిషభ్ 2 కొట్టగా.. ఒకటి యశస్వి బ్యాట్ నుంచి వచ్చింది. భారత్‌లో కివీస్ మొత్తం పది వికెట్లు తీయడం విశేషం. ఇక్కడ అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన నాలుగో బౌలర్‌గా మ్యాట్ హెన్రీ నిలిచాడు. ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన మ్యాట్ హెన్రీ టెస్టుల్లో అత్యంత వేగంగా వంద వికెట్లు పడగొట్టిన కివీస్ బౌలర్ల జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. హెన్రీ 26 టెస్టుల్లో సాధించగా.. రిచర్డ్ హ్యాడ్లీ (25), నీల్ వాగ్నెర్ (26) ముందున్నారు. ఒక టెస్టు ఇన్నింగ్స్‌లో అత్యధిక డక్‌లు కావడం భారత్‌కు ఇది ఐదో సారి. ఈ మ్యాచ్‌లో ఐదుగురు బ్యాటర్లు పరుగులేమీ చేయలేదు. ఇంగ్లండ్‌పై (2014లో) ఆరుగురు డకౌట్‌గా వెనుదిరిగారు. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా అత్యల్ప స్కోరు ఇదే. ఈ మ్యాచ్‌లో 46 పరుగులు చేసింది. గతంలో విండీస్‌పై (1987) 75 పరుగులే చేయగలిగింది. ఓవరాల్‌గా మూడో అత్యల్ప స్కోరు. అడిలైడ్‌లో ఆసీస్ చేతిలో 36 రన్స్‌కే ఆలౌటైంది.

# దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా హేమంగ్ బదానీ



న్యూఢిల్లీ,

దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హేమంగ్ బదానీ బాధ్యతలు చేపట్టనున్నాడు. అటు..ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా భారత మాజీ ఆటగాడు వేణుగోపాల్ రావును దిల్లీ క్యాపిటల్స్ నియమించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. ఏడేళ్లపాటు దిల్లీ హెడ్ కోచ్‌గా ఉన్న రికీ పాంటింగ్‌ను ఇటీవల తొలగించిన సంగతి తెలిసిందే. గత సీజన్ వరకు దిల్లీ ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా సౌరభ్ గంగూలీ కొనసాగాడు. తాజాగా అతడి స్థానంలో వేణుగోపాల్ రావుకు ఆ బాధ్యతలు అప్పగించారు.

స్పోర్ట్స్

## జడేజా బౌలింగ్‌లో కీపర్ పంత్‌కు గాయం

**మైదానం వీడి పెవిలియన్ దారి**

**కోలుకుని వస్తాడని రోహిత్ ఆశాభావం**




బెంగళూరు,

న్యాజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టీమ్‌ఇండియా వికెట్‌కీపర్ రిషభ్ పంత్ గాయపడి మైదానం వీడిన సంగతి తెలిసిందే. కివీస్ ఇన్నింగ్స్‌లో 37వ ఓవర్ జడేజా వేయగా.. చివరి బంతికి కాన్వే షాట్ ఆడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో బంతి ఆఫ్ స్టంప్ మీదుగా వెళ్లి పంత్ మోకాలికి తగిలింది. దీంతో అతడు నొప్పితో విలవిల్లాడాడు. ఫిజియోలు వచ్చి పంత్‌కు చికిత్స అందించారు. అయితే, నొప్పి తాళలేక అతడు మైదానాన్ని వీడాడు. అనంతరం ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు. రెండో రోజు ఆట ముగిసిన తర్వాత పంత్ గాయంపై కెప్టెన్ రోహిత్ శర్మ అప్‌డేట్ ఇచ్చాడు. 'దురదృష్టవశాత్తూ బంతి సరిగ్గా పంత్ మోకాలి చిప్పకు తాకింది. అదే కాలికి గతంలో సర్జరీ జరిగింది. అందుకే మోకాలు వాపు వచ్చింది. కండరాలు కూడా పట్టేశాయి. మేం రిస్క్ తీసుకోదల్చుకోలేదు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా అతడిని డ్రెస్సింగ్ రూమ్‌కి పంపించాం. రిషభ్ పంత్ కూడా మాకు ఇదే విషయం చెప్పాడు. పెద్ద సర్జరీ జరిగిన కాలికే గాయం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ రోజు (గురువారం) రాత్రి అతడు కోలుకుని శుక్రవారం మైదానంలోకి అడుగుపెడతాడని ఆశిస్తున్నాం' అని రోహిత్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 46 పరుగులకే ఆలౌట్ కాగా.. పంత్ (20) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492